# సహకార వికాస సంస్థ

## 50 వసంతాల పురోగతి

## 1975 - 2025

సహవికాస/CDF


సహకార వికాస సంస్థ

55-1-131, సహవికాస కాలనీ, చింతగట్టు క్యాంపు వద్ద, హనుమకొండ - 506 015, తెలంగాణ

ఫోన్: 0870 - 298-2744

ఈమేల్: office@cdf-sahavikasa.net వెబ్‌సైట్: www.cdf-sahavikasa.net

# మాజీ అధ్యక్షులు



కీ.శే. ఎ కె విశ్వనాథరెడ్డి గారు
అధ్యక్షులు
(1975-89)




కీ.శే. ఇ వి రాంరెడ్డి గారు
అధ్యక్షులు
(1989-90)



కీ.శే. డా॥ ఎ అప్పారావు గారు
అధ్యక్షులు
(1990-96)



కీ.శే. ఎన్ అరవింద్‌రెడ్డి గారు
అధ్యక్షులు
(1996-99)



శ్రీ ఎం రామారెడ్డి
అధ్యక్షులు
(1999-2010)



శ్రీమతి కె సంధ్యారాణి
అధ్యక్షులు
(2009)

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | పొదుపు సంఘాలు | 5 |
| 2. | ధాన్య విత్తన రైతు సంఘాలు | 18 |
| 3. | పాల సంఘాలు | 18 |
| 4. | సరళీకృత సహకార చట్టం | 19 |
| 5. | 1995 మ్యాక్స్ చట్టం ఎదుర్కొంటున్న సవాళ్ళు | 22 |
| 6. | శిక్షణా కేంద్రం | 24 |
| 7. | పరిపాలనా వ్యవహారాలు | 27 |
| 8. | ఆర్థిక వివరాలు | 28 |

# సహకార వికాస సంస్థ

## హనుమకొండ, తెలంగాణ

## 50 వసంతాల పురోగతి : 1975-2025

### సహకార సిద్ధాంతం:

కొందరు వ్యక్తులు తమ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అవసరాలను పూర్తి చేసుకొనుటకు స్వచ్ఛందముగా ఏర్పాటు చేసుకున్న స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ సహకార సంఘం. వ్యక్తుల అభివృద్ధి కొరకై సంయుక్త యాజమాన్యంలో, ప్రజాస్వామ్య పద్ధతిలో సంఘం నిర్వహించబడుతుంది.

సహకార భావన అనేది ఉమ్మడి కుటుంబాలలో, సాంప్రదాయక గ్రామీణ సంస్థలలో ఒక ముఖ్యమైన అంశం. మనదేశంలో బ్రిటీష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1904 సహకార చట్టం వల్ల సహకార రంగం అధికారికంగా గుర్తించబడినది.

ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో 1964లో ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1964 (APCS Act 1964) అమలులోకి వచ్చింది. ఆనాటికే భారతదేశంలో బ్రిటీష్ ప్రభుత్వంచే అమలులోకి వచ్చిన చట్టం ఒకటి, మద్రాసు పరగణాలో భాగమైన నిజాం ప్రభుత్వంచే అమలులో ఉన్న చట్టం మరొకటి, మొత్తంగా రెండు సహకార చట్టాలు కొనసాగుతుండేవి.

మామిడి రామారెడ్డిగారు హైదరాబాద్‌లోని శంషాబాద్ గ్రామ వాస్తవ్యులు. సహకార రంగంపై వారికిగల ఆసక్తితో 1970వ దశకంలో ఒక అధ్యయన పర్యటనను చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఈ క్రింది ముఖ్యమైన సహకార సంఘాలను సందర్శించారు.

1. ములుకనూరు సహకార గ్రామీణ బ్యాంకు, కరీంనగర్, ఆంధ్రప్రదేశ్
2. గడ్డిపల్లి ఎత్తిపోతల సహకార సంఘం, సూర్యాపేట, నల్గొండ, ఆంధ్రప్రదేశ్
3. ఆనంద్ మిల్క్ యూనియన్ లిమిటెడ్, ఆనంద్, గుజరాత్






ఈ మూడు సహకార సంఘాలు తమ సభ్యులకు అందించే సేవలకు స్ఫూర్తి చెంది రామారెడ్డిగారు సహకార ఉద్యమ వ్యాప్తియే ధ్యేయంగా, సహకార రంగంలో ఆసక్తి కలిగిన కొంతమంది వ్యక్తులతో కలిసి 1975లో సహకార వికాస సంస్థను


Sahavikasa

(సమాఖ్య / సహవికాస) ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ఆంధ్రప్రదేశ్ సంఘాల నమోదు చట్టం 2001 (Andhra Pradesh Societies Registration Act 2001) పరిధిలో నమోదైనది.

ఈ సంస్థ 1975-1985 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గ సభ్యులకు సంఘాలను పటిష్టవంతంగా నడుపుట కొరకు సహకార వికాస సంస్థ శిక్షణలను ఇవ్వడం జరిగింది.

సహకార సంఘాలను పాలకవర్గ సభ్యులు తమంతట తాము నడుపుకొనుటకు సహకార వికాస సంస్థ శిక్షణలను ఇస్తూ ఎంత కృషి చేసినప్పటికీ సంఘాలు కుంటుపడుతున్నవని గ్రహించడం జరిగింది.

సంఘాలు కుంటుపడుటకు కారణాలు వెతకగా 1964 చట్టమే అడ్డంకి అని సహవికాస గ్రహించింది. ఆ చట్టంలో ఆచరణకు సాధ్యంకాని, సభ్యేతరుల, ప్రభుత్వ, ప్రభుత్వాధికారుల, రాజకీయ నాయకుల జోక్యం, ప్రమేయం ఎక్కువగా ఉండడమే అని తెలిసింది.

సహకార సూత్రాలకనుగుణంగా సభ్యుల ఆర్థిక మరియు సామాజిక ప్రమాణాలను మెరుగుపరిచేందుకు సంఘ సభ్యులందరికి సమానావకాశాలను అందించే సంఘాలను ఏర్పాటు చేయాలని సహవికాస తలచినది.

గ్రామీణ ప్రాంత మహిళలకు పొదుపు చేసుకోవాలనే కోరిక, స్థోమత ఉన్నది. కనుక గ్రామీణ మహిళలు ముందుకు వచ్చేందుకు పొదుపు సంఘాల, సమితుల ఏర్పాటుకు సహవికాస నాంది పలికింది. ఇందుకై గ్రామీణ ప్రజలు పొదుపులు చేసుకొని, వాటి ద్వారా లబ్ధిని పొందేందుకు, తామే నియంత్రించుకునే మహిళా పొదుపు సంఘాలను మొదటగా 1990లో, పురుషుల పొదుపు సంఘాలను 1992లో సహవికాస ఏర్పాటు చేసింది.

1964 చట్టంలోని అడ్డంకులను అధిగమించుటకు 1985-95లో కొత్త చట్టం ఏర్పాటుకై సహవికాస కృషి చేసింది. సహకార సంఘాలలో స్వతంత్రత మరియు ప్రజాస్వామ్యాన్ని పెంపొందించే విధంగా చట్టంలో మార్పులు, జవాబుదారీతనాన్ని సూచించే నిబంధనలను చేర్చాలని, ప్రభుత్వాన్ని కోరుతూ వీడని పట్టుదలతో సహవికాస ఉద్యమాన్ని చేపట్టింది. ప్రణాళికా సంఘ నిర్దిష్టమైన కోరిక మేరకు నమూనా సహకార బిల్లును సహవికాస తయారుచేసింది. ఇది బ్రహ్మప్రకాశ్ కమిటీ చర్చించేందుకు ఆధారం అయ్యింది. బ్రహ్మప్రకాశ్ కమిటీ (1991) నివేదిక, రామకృష్ణయ్య కమిటీ (1994) నివేదికల ఆధారంగా 1994లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఈ బిల్లే 1995లో ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘాల చట్టం 1995గా (1995 మ్యాక్స్ చట్టం) 5 జూన్ 1995న అమలులోకి వచ్చింది.

సాధారణంగా కొత్త చట్టం రూపొందించినప్పుడు పాత చట్టం రద్దు అవుతుంది కాని 1995 చట్టం వచ్చినప్పటికీ 1964 చట్టాన్ని రద్దు చేయకుండా రెండు చట్టాలు అమలులో ఉన్నాయి. ఈ చట్టంలో ఉన్న ప్రత్యేకత ఏమిటనగా ఈ చట్టం ప్రపంచంలోనే సహకార రంగంలో అమలు చేయబడిన మొట్టమొదటి సమాంతర చట్టం. ఈ చట్టాన్ని అమలులోకి తెచ్చినందువల్ల ఈ ఘనత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికే చెందుతుంది. సహకార సిద్ధాంతాన్ని అమలులోకి తేగల, నిజమైన సహకార స్ఫూర్తిని అందించగలిగినది ఈ చట్టం. ఈ చట్టాన్ని అమలులోనికి తేవడంలో సహవికాస విశేషమైన కృషి చేసినది.

ఆంధ్రరాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని సరళీకృత చట్టాన్ని తమ రాష్ట్రంలో కూడా అమలుచేసుకోవాలని అనుకున్న రాష్ట్రాలను సహవికాస ప్రోత్సహించింది. అటువంటి రాష్ట్రాలు ఉపయోగించుకోవడానికి రిఫరెన్షియల్ బిల్ 2001ని

(Referential Bill 2001) సహవికాస తయారుచేసింది. 1995 సంవత్సరం నుండి సహవికాస ఏర్పాటు చేసిన సహకార సంఘాలను ఈ చట్టం కింద నమోదు చేయటం జరుగుతున్నది.

## సహవికాస ఆశయం

1995లో అంతర్జాతీయ సహకార సమితి / సమాఖ్యచే (International Cooperative Alliance (ICA)) రూపొందించబడి, 2001లో ఐక్యరాజ్య సమితి (United Nations Organisation (UNO)) మరియు 2002లో అంతర్జాతీయ కార్మిక సమాఖ్య (International Labour Organisation (ILO)) లచే ధృవీకరించబడిన సహకార సిద్ధాంతాన్ని, సూత్రాలను ఆధారంగా చేసుకొని, బాధ్యతతో, అధికార వికేంద్రీకరణతో, ప్రజాస్వామ్య పద్ధతిలో స్వయం సహాయం, పరస్పర సహాయం ప్రాతిపదికలుగా, స్థానిక వనరులను సమర్థవంతంగా సమీకరిస్తూ, పెంపు చేస్తూ పనిచేసే సంస్థలుగా సహకార సంఘాలు పనిచేయడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడమే సహవికాస ఆశయం.

నేటికి సహవికాస క్షేత్రపరిధిలోని 320 గ్రామాలలో 585 పొదుపు సహకార సంఘాలు కలవు. వీటిని "స్వకృషి పొదుపు సహకార సంఘాలు"గా పిలుస్తున్నాము. ఈ సంఘాలు 2,69,000 సభ్యులతో రూ 570 కోట్ల సొంత నిధులతో విజయవంతంగా నడుస్తున్నాయి. ఈ సంఘాలు 1995 మ్యాక్స్ చట్టం కింద నమోదైనవి.

## స్వకృషి సహకార ఉద్యమ ఆరంభం నుండి సహకార వికాస సంస్థ అందిస్తున్న సేవలు:

1. సహకార సంఘాల ఏర్పాటు
2. సభ్యులకు సహకార విద్యా కార్యక్రమాలు
3. పాలకవర్గ సభ్యులకు ఉపవిధులపై, 1995 చట్టంపై శిక్షణా కార్యక్రమాలు
4. సంఘాల, సమితుల గణకులకు, అధ్యక్షులకు లెక్కల నిర్వహణపై శిక్షణా కార్యక్రమాలు
5. సమితుల గణకులకు లెక్కల ఆడిట్‌పై శిక్షణా కార్యక్రమాలు
6. సమితులకు నెలవారీ ఆడిట్ సేవ
7. సంఘాలకు టెస్ట్ ఆడిట్ సేవ
8. సంఘాలకు టెస్ట్ చెక్ సేవ
9. సంఘాల పాలకవర్గ సమావేశాలకు హాజరు
10. సంఘాల సాధారణ మహాసభలు, వార్షిక మహాసభలకు హాజరు
11. సమితుల పాలకవర్గ, సిబ్బంది సమావేశాలకు హాజరు
12. సమితుల సాధారణ మహాసభలు, వార్షిక మహాసభలకు హాజరు
13. సమితుల అధ్యక్షుల, ఉపాధ్యక్షుల ఎన్నికల నిర్వహణ
14. సంఘాల, సమితుల విభజనలో సహాయం అందించటం
15. సమితుల అధ్యక్షుల, పర్యవేక్షకుల, గణకులతో కార్యశాలల ఏర్పాటు
16. 2004 నుండి పొదుపు సంఘాల లెక్కల కంప్యూటరీకరణ కొరకు స్వకృషి అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి పరచటం జరుగుతున్నది
17. 2009 నుండి హార్డ్‌వేర్ సేవలు

18. 2010 నుండి సామూహిక నిధి పథకం – 1

19. 2013 నుండి సామూహిక నిధి పథకం – 2 (పురుషులు), 2014 నుండి సామూహిక నిధి పథకం – 2 (మహిళలు)

20. 2016 నుండి మార్గదర్శకుల సామూహిక నిధి పథకం

21. 2021 నుండి స్వకృషి అకౌంటింగ్ నూతన సాఫ్ట్‌వేర్‌ను (ఆన్‌లైన్) అభివృద్ధి పరచటం జరుగుతున్నది

22. 2023 నుండి ప్రాంతీయ సమావేశాలకు హాజరు

## 1. పొదుపు సంఘాలు

వరంగల్, హనుమకొండ, కరీంనగర్, జనగామ, సిద్ధిపేట జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు, పురుషులు సహవికాసలోని పొదుపు విభాగ సహకారంతో పొదుపు సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంఘాలకు తగిన సలహా సూచనలను, శిక్షణలను ఈ విభాగం అందిస్తున్నది.

స్వయం సహాయం, పరస్పర సహాయం, ప్రజాస్వామ్యం ప్రాతిపదికలుగా ఒకే రకమైన అవసరాలున్న కొంత మంది వ్యక్తులు కలిసి తమ అవసరాలను తీర్చుకొనుటకు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. పొదుపు, అప్పు సేవలను అందించే సహకార సంఘాలను పొదుపు సహకార సంఘాలుగా వ్యవహరిస్తున్నాము. ఈ సంఘాలలోని సభ్యులు తమ నియంత్రణతో, తమ సొంత నిధులతో, తమ శ్రేయస్సు కొరకు సమర్థవంతమైన సేవలను పొందడం ద్వారా తమ ఆర్థిక, సామాజిక స్థితిని మెరుగుపరచుకోవటానికి తామే ఏర్పాటు చేసుకున్న సహకార సంఘాలు స్వకృషి పొదుపు సహకార సంఘాలు. ఈ సంఘాల ముఖ్య ఉద్దేశాలు:

1 గ్రామీణ ప్రాంతాలలో ఒక క్రమపద్ధతిలో నియమిత పొదుపు చేసుకోవడం.

2 ఆర్థిక అవసరాలకు నియమిత పొదుపుల ఆధారంగా అప్పులు పొందడం

3 నెలలో కనీసం ఒకరోజు సంపాదనను పొదుపు చేసుకోవడం వలన వృద్ధాప్యంలో ఇతరులపై ఆధారపడకుండా గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం

పొదుపు సంఘాల ప్రతినిధులు సమితులు, సహవికాస అందిస్తున్న శిక్షణలు పొంది తమ నైపుణ్యాన్ని, సమర్థతను పెంచుకుంటున్నారు. తద్వారా సంఘాల నిర్వహణలో చురుకుగా పాల్గొంటూ సంఘాలను పటిష్టవంతంగా నడిపిస్తున్నారు.

సభ్యుల ఆలోచనాధోరణిని, అనుకూల దృక్పథాన్ని ప్రభావితం చేసే వివిధ రకాల పథకాలను, పరిస్థితులను అధిగమించే విధంగా సంఘాల పాలకవర్గ సభ్యులు తయారుకావాలి. ఈ రోజున ఏవిధంగానైతే సభ్యులు తమ వాస్తవమైన ఆర్థిక అవసరాలను తీర్చుకుంటున్నారో అదేవిధంగా ముందు తరాలు కూడా తమ ఆర్థిక అవసరాలను ఈ సంఘాల ద్వారా తీర్చుకోగలిగే విధంగా పాలకవర్గ సభ్యులు సంఘాలను నడిపించగలగాలి.

ఏ సంస్థ అయినా వ్యక్తులతో కాకుండా పద్ధతుల ఆచరణతో మాత్రమే దీర్ఘకాలం కొనసాగుతుందని సహవికాస నమ్ముతుంది. స్వకృషి ఉద్యమంలో భాగస్వాములైన సంఘాలు విజయవంతంగా నడవడానికి అవి రూపొందించుకున్న పద్ధతులను పాటించడమే ఒక ముఖ్య కారణం. అలాగే కేవలం సభ్యుల సొంత నిధులతో అవి పనిచేయటం మరొక కారణం. పొదుపు

సంఘాలు ఈ స్థాయిలో ఉండటానికి సభ్యుల, పాలకవర్గ సభ్యుల, సిబ్బంది నీతి, నిజాయితీలనే విలువలే ముఖ్య కారణం.



సభ్యులకు సంఘంలో సభ్యత్వాన్ని ఇస్తున్న సంఘ పాలకవర్గం (నాడు)

వరంగల్ చుట్టుప్రక్కల గ్రామాలలో 1990లో మహిళా పొదుపు సంఘాలను మహిళలు, 1992లో పురుషుల పొదుపు సంఘాలను పురుషులు ఏర్పాటు చేసుకొనుట ప్రారంభించినారు. అదే విధంగా నేటి వరకు హనుమకొండ, కరీంనగర్, సిద్ధిపేట, జనగామ చుట్టు ప్రక్కల గ్రామాలలో కూడా సంఘాలు ఏర్పాటు అయినవి.

ఈ సంఘాలు పటిష్టవంతంగా పనిచేయడానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించడానికి సహవికాస గత 35 సంవత్సరాలుగా కృషి చేస్తున్నది. మహిళా సంఘాలు రూ 10లతో ప్రారంభమైన పొదుపులు నేడు రూ 14,590లకు చేరుకున్నాయి. సభ్యుల పొదుపులపై సంఘం కలిపిన బోనస్ రూ 46,750లు కలదు. సభ్యులకు ఇచ్చే అప్పు అర్హత రూ 500ల నుండి రూ 1,86,000లకు పెరిగింది. పురుషుల సంఘాలు రూ 15లతో ప్రారంభమైన పొదుపులు నేడు రూ 18,605లకు చేరుకున్నాయి. సభ్యుల పొదుపులపై సంఘం కలిపిన బోనస్ రూ 1,39,929లు కలవు. సభ్యులకు ఇచ్చే అప్పు అర్హత రూ 500ల నుండి రూ 4,77,000లకు పెరిగింది. ఈ సంఘాలలో చేతి రాతతో ప్రారంభమైన లెక్కల నిర్వహణ కంప్యూటరీకరణకు చేరుకొని నేడు కంప్యూటర్ ద్వారా జమరశీదును జారీచేయడం జరుగుతున్నది.

మహిళా, పురుషుల పొదుపు సంఘాల, సమితుల ఆర్థిక సంవత్సరం 1 ఏప్రిల్‌న ప్రారంభమై 31 మార్చికి ముగియును. 31 మార్చి 2025 నాటికి 344 మహిళా పొదుపు సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలలో 1,56,289 మహిళా సభ్యులు ఉన్నారు. ఈ సంఘాలు 31 మహిళా సమితులను ఏర్పాటు చేసుకొని తమ సభ్యులకు సేవలనందిస్తున్నాయి. 31 మార్చి 2025 నాటికి 241 పురుషుల పొదుపు సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలలో 1,13,450 పురుషులు సభ్యులుగా ఉన్నారు. ఈ సంఘాలు 23 పురుషుల సమితులను ఏర్పాటు చేసుకొని తమ సభ్యులకు సేవలనందిస్తున్నాయి.

## బృంద సమావేశాలు

సంఘాలు ఏర్పాటైన ప్రారంభంలో ఒకరిద్దరు సభ్యులే అందరు సభ్యులకు అప్పులను సిఫారసు చేసేవారు. అందువలన సభ్యులకు ఇచ్చిన అప్పుల బాధ్యత పాలకవర్గానికి కష్టంగా ఉండేది. అందుకై సమిష్టి బాధ్యతా బృందాలను ఏర్పాటు చేయడమైనది. అప్పు సిఫారసు చేసే బృంద సభ్యులు అప్పు కోరే సభ్యుల నిజమైన శ్రేయోభిలాషిగా సభ్యుల స్థోమతకు మించి అప్పును సిఫారసు చేయరాదు. బృంద సభ్యులు అప్పును సిఫారసు చేస్తున్నప్పుడు అప్పు దరఖాస్తుపై సిఫారసు సంతకాలు చేయడమే తమ బాధ్యత అని కాకుండా, సిఫారసు చేసిన అప్పును తిరిగి వసూలయ్యేలా చూడడం కూడా తమ బాధ్యతేనని గుర్తించాలి. ఈ పద్ధతిని బంగ్లాదేశ్ గ్రామీణ బ్యాంకు నుండి స్వీకరించడం జరిగినది.



తోటి సభ్యునికి అప్పును సిఫారసు చేయుట కొరకు బృంద సమావేశంలో పాల్గొన్న బృంద సభ్యులు

## సంఘాల పాలకవర్గ సమావేశాలు

సంఘ పాలకవర్గ సభ్యులు నెలవారీ పాలకవర్గ సమావేశాన్ని ఏర్పాటుచేసుకొని గతనెలలో జరిగిన లావాదేవీలను సమీక్షిస్తారు. అదేవిధంగా సభ్యుల అప్పుదరఖాస్తులను పరిశీలించి అప్పులను మంజూరీ చేస్తారు.



సంఘ నెలవారీ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న సంఘ పాలకవర్గ సభ్యులు (నాడు)



సంఘ నెలవారీ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న సంఘ పాలకవర్గ సభ్యులు (నేడు)



సంఘ నెలవారీ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న సంఘ పాలకవర్గ సభ్యులు

## సమితి పాలకవర్గ సమావేశాలు

సంఘాల అధ్యక్షులు సమితి పాలకవర్గం, సమితి పాలకవర్గ సభ్యులు నెలవారీ పాలకవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని గతనెలలో జరిగిన సమితి లావాదేవీలను సమీక్షిస్తారు. అలాగే సభ్యసంఘాల అప్పుదరఖాస్తులను పరిశీలించి అప్పులను మంజూరీ చేస్తారు. సభ్యసంఘాల లెక్కలను, సమితి ఆడిట్ నివేదికలను సమీక్షిస్తారు.



సమితి నెలవారీ పాలకవర్గ సమావేశంలో పాల్గొన్న సమితి పాలకవర్గ సభ్యులు

## అప్పుల రకాలు

నాడు సభ్యులకు ఒకే రకమైన అప్పులను అనగా నియమిత, బోనస్, అభయనిధిపై ఒకే అప్పును ఇచ్చేవారు. ఆ అప్పు తీరేంత వరకు మరొక అప్పును పొందే అవకాశం లేకుండా పోయింది. అందువలన నియమిత, బోనస్, అభయనిధి నిక్షేపాలపై వేర్వేరుగా అప్పులను ఇవ్వాలని ఉద్యమం నిర్ణయించుకున్నది. ఈ సంఘాల నుండి సభ్యులు అప్పులను పొంది జీవనోపాధిని పొందుటకు, వ్యవసాయ, వ్యాపార పెట్టుబడులకు, విద్యా, వైద్య ఖర్చులకు వినియోగిస్తున్నారు.



సాక్షుల సమక్షంలో సభ్యురాలికి అప్పు మొత్తాన్ని ఇస్తున్న సంఘ అధ్యక్షులు



మొండి బకాయిదారులకు సంఘంపై అవగాహన కల్పిస్తున్న సమితి ప్రతినిధులు (నాడు)



"0" శాతం బకాయిని సాధించిన సంఘానికి బహుమతిని అందిస్తున్న సమితి ప్రతినిధి



సంఘం నుండి అప్పును పొంది పిండిగిర్నిని ఏర్పాటు చేసుకొని జీవనోపాధిని పొందిన సభ్యురాలు (నాడు)



సంఘం నుండి అప్పును పొంది కుట్టుమిషన్‌ను ఏర్పాటు చేసుకొని జీవనోపాధిని పొందిన సభ్యురాలు (నేడు)

## ప్రత్యేక అప్పులు

సభ్యులలో బకాయిపడేతత్వాన్ని తగ్గించడానికి, బృంద సభ్యులుగా తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి, సభ్యుల యొక్క అదనపు ఆర్థిక అవసరాలను తీర్చడానికి మరియు మిగులు నిధుల వినియోగం కొరకు

ప్రత్యేక అప్పు సౌకర్యాన్ని కల్పించడం జరిగింది. ప్రత్యేక అప్పును పొందడానికి సభ్యులు గత 2 సంవత్సరాలలో ఒక నెల కూడా సంఘానికి బకాయి పడకుండా ఉండాలి.

### సమితిలో ప్రత్యేక అప్పులు

సంఘాల యొక్క అదనపు ఆర్థిక అవసరాలను తీర్చడానికి మరియు మిగులు నిధుల వినియోగం కొరకు ప్రత్యేక అప్పు సౌకర్యాన్ని సంఘాలకు కల్పించడం జరిగింది. ప్రత్యేక అప్పును పొందడానికి వరుసగా 6 నెలల పొదుపు, అప్పు సగటు బకాయి 5శాతంలోపు ఉండాలి.



సంఘం నుండి అప్పును పొంది ఆటోను కొనుగోలు చేసి జీవనోపాధిని ఏర్పాటు చేసుకున్న సభ్యుడు

### భీమా పథకాలు

స్వకృషి పొదుపు సంఘాలలో సభ్యుల నిధులు రోజురోజుకు పెరుగుతున్నందున అప్పు అర్హత కూడా పెరుగుతున్నది. అప్పు తీసుకున్న సభ్యులు సంఘానికి అప్పును తిరిగి చెల్లించకముందే మరణించిన సందర్భంలో అప్పుభారం కుటుంబ సభ్యులపై, జమానతుదారులపై పడకుండా, సంఘానికి రానిబాకీలు ఏర్పడకుండా ఉండుటకు అభయనిధి, సామూహిక నిధి పథకాలను సమితులు నిర్వహిస్తున్నాయి. సభ్యులు మరణించినపుడు వారి అప్పును తీర్చుటకు ఈ రెండు భీమా పథకాలు ఉపయోగపడుతున్నాయి. అభయనిధి పథకంలో పాల్గొంటూ మరణించిన సభ్యులు 3 నెలలకు మించి బకాయి పడి ఉండరాదు.



మరణించిన సభ్యురాలి నామినీకి అభయనిధి విపత్సహాయాన్ని అందిస్తున్న సమితి, సంఘ ప్రతినిధులు



మరణించిన సభ్యుని నామినీకి సామూహిక నిధి విపత్సహాయాన్ని అందిస్తున్న సమితి, సంఘ ప్రతినిధులు

### మహిళా, పురుషుల పొదుపు సంఘాలలో సభ్యులు అప్పుపై చెల్లించిన వడ్డీ, సంఘాలు సభ్యులకు ఇచ్చిన బోనస్ వివరాలు:

సంఘాల ప్రారంభం నుండి సభ్యులు అప్పుపై చెల్లించే వడ్డీ రేట్లను మహిళా పొదుపు సంఘాలు తగ్గించుకున్నాయి. సంఘ సొంత నిధుల ఆధారంగా ఈ తగ్గింపు జరుగుతున్నది. అలాగే మహిళా పొదుపు సంఘాలలో సభ్యులకు ఇస్తున్న బోనస్ ప్రతీ సంవత్సరం మారుతూ వస్తున్నది.

ఎన్ని మహిళా పొదుపు సంఘాలలో ఏ వడ్డీ రేటు అమలులో ఉన్నది, ఎన్ని సంఘాలలో ఏ బోనస్ శాతాన్ని మహిళా పొదుపు సంఘాల సభ్యులకు ఇచ్చినవో ఆ వివరాలు కింది విధంగా ఉన్నాయి:

| అప్పుపై వడ్డీ శాతం | | | | 31-03-2025 నాటికి | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| గతం | | | ప్రస్తుతం | మహిళా పొదుపు సంఘాలు | సభ్యులు | బోనస్ శాతం | | | | |
| | | | | | | 0 | 1-5 | 6-8 | 9-11 | 12-14 |
| *1* | *2* | *3* | *4* | *5* | *6* | *7* | *8* | *9* | *10* | *11* |
| - | - | 24% | 18% | 8 | 1,896 | 4 | 1 | 3 | 0 | 0 |
| - | 24% | 18% | 12% | 216 | 89,645 | 32 | 97 | 81 | 4 | 2 |
| 24% | 18% | 12% | 9% | 120 | 64,559 | 3 | 73 | 38 | 6 | 0 |
| మొత్తం | | | | **344** | **1,56,100** | **39** | **171** | **122** | **10** | **2** |

మహిళా పొదుపు సమితులు సభ్యసంఘాలకు ఇచ్చే నియమిత పొదుపులపై వడ్డీ వివరాలు:

| అప్పుపై వడ్డీ శాతం | 31-03-2025 నాటికి | | | | | |
|---|---|---|---|---|---|---|
| | మొత్తం సమితులు | సమితులు | బోనస్ శాతం | | | |
| | | | 2-3 | 4-6 | 7-9 | 10-12 |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 11% | 31 | 31 | 13 | 6 | 10 | 2 |

ఎన్ని పురుషుల పొదుపు సంఘాలలో ఏ వడ్డీ రేటు అమలులో ఉన్నది, ఎన్ని సంఘాలలో ఏ బోనస్ శాతాన్ని పురుషుల పొదుపు సంఘాల సభ్యులకు ఇచ్చినవో ఆ వివరాలు కింది విధంగా ఉన్నాయి:

| అప్పుపై వడ్డీ శాతం | | | | 31-03-2025 నాటికి | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| గతం | | | ప్రస్తుతం | పురుషుల పొదుపు సంఘాలు | సభ్యులు | బోనస్ శాతం | | | | |
| | | | | | | 0 | 1-5 | 6-8 | 9-11 | 12-14 |
| *1* | *2* | *3* | *4* | *5* | *6* | *7* | *8* | *9* | *10* | *11* |
| - | - | 24% | 18% | 10 | 2,889 | 0 | 7 | 2 | 1 | 0 |
| - | 24% | 18% | 12% | 156 | 69,676 | 9 | 76 | 63 | 8 | 0 |
| 24% | 18% | 12% | 9% | 75 | 40,885 | 0 | 41 | 34 | 0 | 0 |
| మొత్తం | | | | **241** | **1,13,450** | **9** | **124** | **99** | **9** | **0** |

పురుషుల పొదుపు సమితులు సభ్యసంఘాలకు ఇచ్చే నియమిత పొదుపులపై వడ్డీ వివరాలు:

| అప్పుపై వడ్డీ శాతం | 31-03-2025 నాటికి | | | | | |
|---|---|---|---|---|---|---|
| | మొత్తం సమితులు | సమితులు | బోనస్ శాతం | | | |
| | | | 2-3 | 4-6 | 7-9 | 10-12 |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 11% | 23 | 23 | 22 | 1 | 0 | 0 |

లోటుకు గురైన సమితులు అట్టిలోటును సభ్యసంఘాల నుండి భర్తీ చేసుకుంటున్నాయి.

## సంఘాల వార్షిక మహాసభలు

31 మార్చి 2025నాటికి 31 మహిళా సమితులలో 338 సంఘాలు కలవు, 23 పురుషుల సమితులలో 236 సంఘాలు ఉపవిధులననుసరించి సంఘాలు జూన్ 30లోపు వార్షిక మహాసభలను జరుపుకోవాలి. రూపొందించుకున్న ఉపవిధులను అనుసరించి సంఘాలు వార్షిక మహాసభలను నిర్వహించుకుంటున్నాయి. ఈ మహాసభలలో సంఘంలో ఆ వార్షిక సంవత్సరంలో జరిగిన లావాదేవీల వివరాలను, ఇతర కార్యక్రమాలను వార్షిక నివేదిక రూపంలో సభ్యులకు అందజేస్తారు.



సంఘ వార్షిక మహాసభలో పాల్గొన్న సంఘ సభ్యులు (నాడు)



సంఘ వార్షిక మహాసభలో పాల్గొన్న సంఘ సభ్యులు (నేడు)

కొన్ని మహిళా, పురుషుల సంఘాల వార్షిక మహాసభలలో సహవికాస ప్రతినిధులు పాల్గొంటారు. సంఘాల, సమితుల పాలకవర్గం సమర్పించిన వార్షిక నివేదికలలో గమనించవలసిన అంశాలను సహవికాస ప్రతినిధులు సభ్యుల దృష్టికి తీసుకొని రావడం జరుగుతుంది. స్వకృషి పొదుపు ఉద్యమ పద్ధతుల గురించి, భీమా పథకాల స్వయంపోషకత్వం గురించి సభ్యులకు వివరించడం జరుగుతుంది.



సంఘ వార్షిక మహాసభలో సంఘ లెక్కలపై
వివరణ కోరుతున్న సంఘ సభ్యురాలు (నాడు)



సంఘ వార్షిక మహాసభకు హాజరైన
సభ్యుల నమోదు ప్రక్రియ

## సమితుల వార్షిక మహాసభలు

సంఘాల పాలకవర్గ సభ్యులు సమితి మహాసభ. 30 జూన్ లోపు సమితులు వార్షిక మహాసభలను నిర్వహించుకుంటున్నాయి. ఈ మహాసభలలో సంఘాల పాలకవర్గ సభ్యులు పాల్గొంటారు. సమితి మహాసభలలో మహాసభ అనంతరం సమితి పాలకవర్గాలు సమితి అధ్యక్షులను, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటాయి. 1 కంటే ఎక్కువ నామినేషన్‌లు వచ్చిన మహిళా, పురుషుల పొదుపు సమితులలో అధ్యక్షుల పదవికి రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను నిర్వహించుకుంటాయి. ఈ ఎన్నికలలో సమితుల కోరిక మేరకు సహవికాస ప్రతినిధులు ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారు.




సమితి మహాసభలో పాల్గొన్న సహవికాస, స్వకృషి ఉద్యమ ప్రథమ కార్యకర్త శ్రీ రామారెడ్డి గారు



మహిళా పొదుపు సమితి మహాసదస్సులో ప్రసంగిస్తున్న శ్రీమతి ఇందిర గారు




సమితి మహాసభలో పాల్గొన్న సహవికాస మేనేజర్ శ్రీ లక్ష్మణ్ గారు



సమితి మహాసదస్సుకు బయలుదేరుతున్న సంఘ సభ్యులు



సమితి వార్షిక మహాసభలో పాల్గొన్న సంఘాల పాలకవర్గ సభ్యులు (నాడు)

## సంఘాలలో ఎన్నికలు

ఉపవిధులను అనుసరించి రొటేషన్ పద్ధతిలో ఖాళీ అయ్యే 4 పాలకవర్గ స్థానాలకు 4 కంటే ఎక్కువ నామినేషన్‌లు వచ్చిన మహిళా పొదుపు సంఘాలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను నిర్వహించుకుంటాయి. అదే విధంగా సంఘాల అధ్యక్షుల పదవికి 1 కంటే ఎక్కువ నామినేషన్‌లు వచ్చిన మహిళా, పురుషుల పొదుపు సంఘాలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను నిర్వహించుకుంటాయి. సంఘ ఉపాధ్యక్ష పదవికి 1 కంటే ఎక్కువ నామినేషన్‌లు వచ్చిన మహిళా, పురుషుల పొదుపు సంఘాలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను నిర్వహించుకుంటాయి.



1990లో ఏర్పడిన సంఘ మొదటి మహాసభలో
పదవీకాలాల కొరకు చీటీలు తీస్తున్న నూతన పాలకవర్గసభ్యులు



సంఘ పాలకవర్గ సభ్యుల ఎన్నికలలో ఓటు హక్కును
వినియోగించుకుంటున్న సభ్యురాలు

మహిళా, పురుషుల పొదుపు సంఘాలలో జరిగే ఎన్నికలకు సమితి ప్రతినిధులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగేలా చూస్తారు.

## సమితుల సాధారణ మహాసభలు

సమితిలోని సభ్యసంఘాల పాలకవర్గ సభ్యులందరూ సమితి మహాసభ. ఉపవిధులను అనుసరించి సమితులు ఫిబ్రవరి 28/29 లోపు సాధారణ



సంఘ పాలకవర్గ సభ్యుల ఎన్నికలలో
ఓట్ల లెక్కింపు చేస్తున్న సమితి ప్రతినిధులు

మహాసభలను జరుపుకోవాలి. సంఘాలలో ఎదురౌతున్న సవాళ్లను, సమస్యలను ఈ మహాసభలలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటారు.

## కంప్యూటరీకరణ

స్వకృషి ఉద్యమానికి సహవికాస అందిస్తున్న సేవలలో కంప్యూటర్ సేవలు ఒక భాగం. కంప్యూటరీకరణ కాకముందు కొన్ని సంఘాల, సమితుల లెక్కలు ఆర్థిక సంవత్సరం ముగిసిన రెండు నెలల వరకు కూడా ముగింపు లెక్కలు పూర్తికాకపోయేవి. సాంకేతిక పరిజ్ఞానాన్ని కంప్యూటరీకరణ రూపంలో స్వకృషి సంఘాలలో, సమితులలో ప్రవేశపెట్టడం ద్వారా తమ సభ్యులకు, సభ్యసంఘాలకు మరింత మెరుగైన సేవలను అందించాలనే ఉద్దేశంతో 2005 నుండి సంఘాలను, సమితులను కంప్యూటరీకరణ చేసుకోవడం జరిగింది. ఇందుకు కావలసిన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని సహవికాస అందించింది.



**సంఘంలో లావాదేవీలు చేస్తున్న సభ్యులు (నాడు)**



**సంఘంలో లావాదేవీలు చేస్తూ కంప్యూటర్ జమరశీదును పొందుతున్న సభ్యురాలు (నేడు)**

**సంఘాలు, సమితులు లెక్కలను కంప్యూటరీకరణ చేసుకోవడం ద్వారా కింది ప్రయోజనాలను పొందుతున్నాయి:**

- సభ్యులు కోరిన వెంటనే వారికి కావలసిన సమాచారాన్ని సంఘ ప్రతినిధులు ఇవ్వగలుగుతున్నారు. దీనివల్ల సభ్యులలో సంఘంపై నమ్మకం పెరిగింది. తద్వారా కొన్ని సంఘాలలో సభ్యత్వం పెరుగుతున్నది.
- సంఘ లెక్కలలో ఖచ్చితత్వాన్ని సాధించగలిగినారు.
- సకాలంలో వార్షిక లెక్కలను, నివేదికను తయారు చేసుకొని మహాసభను నిర్వహించుకోగలుగుతున్నారు.
- సభ్యులకు తన ఖాతా పేరున నాటికి గల అప్పు నిల్వలు తెలుస్తున్నాయి.



**కంప్యూటర్‌లో సంఘ లెక్కలను పరిశీలిస్తున్న సంఘ పర్యవేక్షకులు**

### స్వకృషి అకౌంట్స్ ప్యాకేజి వలన సభ్యులు, సంఘాలు పొందుతున్న లాభాలు

- రోజువారీ తాజా లెక్కల నిర్వహణ
- సంఘాల లెక్కల నమోదులలో గణకులు చేసిన పొరపాట్లను ఆన్‌లైన్ ద్వారా సరిచేయడం.
- నూతన సాఫ్ట్‌వేర్ ద్వారా సంఘాల లెక్కల డేటా బ్యాకప్‌లు ఆన్‌లైన్ ద్వారా సర్వర్‌లో నిక్షిప్తం చేయడం
- స్వకృషి పొదుపు ఉద్యమ పద్ధతుల అమలు
- సంఘ లెక్కలలో ఖచ్చితత్వాన్ని సాధించడం
- సభ్యులకు సంఘంపై పూర్తి నమ్మకాన్ని కలిగించడం
- సభ్యులు కోరిన సమాచారాన్ని వెంటనే అందించడం
- తక్కువ సమయంలో, తక్కువ శ్రమతో, ఎక్కువ సమాచారాన్ని, ఎక్కువ పనిని పూర్తి చేయడం.
- సంఘాల గణకుల పనితీరుపై నియంత్రణ సాధించడం
- సభ్యులకు ఇచ్చే అప్పులను సంఘ పర్యవేక్షకులు కంప్యూటర్లలో ఆమోదించడం.

స్వకృషి ఉద్యమానికి సహవికాస అందిస్తున్న కంప్యూటర్ సేవలలో భాగంగా కొన్ని నూతన పద్ధతులను అందించడం జరుగుతుంది. సంఘాలలో నిధుల పరిరక్షణ సభ్యులకు సంఘ లావాదేవీలపై పారదర్శకత కల్పించడం కోసం కొన్ని పద్ధతులను ప్రవేశపెట్టబోతున్నాము. అవి:

1. వేలి ముద్ర (Thumb Impression) 2. ఎస్.యం.ఎస్. (Send Message Service) 3. ఫోటో (Photo)

**వేలిముద్ర** (Thumb Impression): సంఘంలో బయోమెట్రిక్ యంత్రం ద్వారా సభ్యుల వేలిముద్రను తీసుకోవడం జరుగుతుంది. సభ్యులకు అప్పు పంపిణీ చేసే సందర్భంలో తప్పకుండా సభ్యుల వేలిముద్రతో సరిపోల్చుకొని అప్పులను ఇవ్వడం జరుగుతుంది.

**ఎస్.యం.ఎస్.** (Send Message Service): సభ్యుల లావాదేవీలు పూర్తయిన వెంటనే సదరు సభ్యులకు నాటి వరకు వారి పేరున ఉన్న పొదుపులు, అప్పుల నిల్వల సమాచారాన్ని మెసేజ్ రూపంలో సభ్యులకు పంపించడం జరుగుతుంది.

**ఫోటో** (Photo): ప్రతి సభ్యురాలి/ సభ్యుని ఫోటో తీసి డాటా బేస్‌లో నిక్షిప్తం చేయడం జరుగుతుంది.

ఈ పద్ధతులను అమలు చేయడం వల్ల బినామీ అప్పులు ఇవ్వకుండా నిధుల పరిరక్షణ జరుగుతుంది.

## మార్గదర్శకులు

ఏ సభ్యురాలైనా తాను సంపాదించలేని రోజున అంటే వృద్ధాప్యంలో ఇతరులపై ఆధారపడకుండా గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలనేదే పొదుపు సంఘ ఉద్దేశం. వృద్ధాప్యం కాకూడదు ఏ సభ్యురాలికి శాపం అనే భావన ఇందులో ఇమిడి ఉంది. సంఘంలో చేరి సంఘంపై నమ్మకముంచి సభ్యులుగా కొనసాగి, సంఘ అభివృద్ధికి కారకులై, సభ్యత్వం ముగిసి తమ పొదుపులు, నిక్షేపాలను సంఘంలో జమచేసుకున్న వారిని మార్గదర్శకులు అంటున్నాము. వీరు నేటి, రేపటి తరాల పొదుపు సంఘాల సభ్యులకు మార్గదర్శకులు. వీరి నిక్షేపాలను మార్గదర్శకుల నిక్షేపాలు అంటున్నాము. 31 మార్చి 2025నాటికి

54 సమితులలో 456 సంఘాలలో 7,671 మార్గదర్శకులు కలరు. వీరి నిక్షేపాలు రూ 15,30,25,434లు కలవు. ఈ సభ్యురాలు సభ్యత్వం ముగిసిన రోజున తన ఖాతాలో ఉన్న నియమిత పొదుపులు, బోనస్, అభయనిధి నిక్షేపాలను మాత్రమే సంఘంలో మార్గదర్శకుల నిక్షేపాలుగా పెట్టుకునే అవకాశాన్ని సంఘం వీరికి కల్పించింది.


మార్గదర్శకులను సన్మానిస్తున్న సంఘ పర్యవేక్షకులు

- మార్గదర్శకుల నిక్షేపాలపై సంఘం సభ్యులకు ఇచ్చే అప్పులపై వసూలు చేసే వార్షిక వడ్డీని చెల్లిస్తుంది. (9%/12% మించకుండ)
- ఈ వడ్డీని మార్గదర్శకులు తమ ఇష్ట ప్రకారం (నెలకు, 3 నెలలకు, 6 నెలలకు లేదా 12 నెలలకు) తీసుకోవచ్చును. ఒకవేళ వడ్డీని వీరు తీసుకోనట్లైతే సంవత్సరాంతాన అట్టి వడ్డీ వారి సాధారణ పొదుపులకు జమ చేయబడుతుంది.
- మార్గదర్శకులు తమ ఆరోగ్య, ఆర్థిక అవసరాల నిమిత్తం తమ నిక్షేపాల నుండి పాక్షికంగా నిక్షేపాలను వాపస్ తీసుకోవచ్చు.

ఈ అవకాశాన్ని సభ్యత్వం ముగిసిన సభ్యులందరూ వినియోగించుకొనే విధంగా ప్రోత్సహించవలసిన బాధ్యత ఉద్యమ కార్యకర్తలపై ఉంది. అప్పుడే పొదుపు సంఘ ఉద్దేశం నెరవేరడానికి మన వంతు కృషి చేసినవారమవుతాము.

65 సంవత్సరాల వయస్సు నిండే వరకు సంఘంలో సభ్యులుగా కొనసాగి ముగింపు అయిన సభ్యులకు స్వకృషి పొదుపు ఉద్యమ నిర్ణయాలలో భాగంగా వీరి మొత్తం పొదుపులపై ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతున్నది. సభ్యత్వం ముగిసినప్పటికి సంఘం నుండి వాపస్ వెళ్ళిపోకుండా సంఘంలోనే మార్గదర్శకులుగా కొనసాగేందుకు సభ్యులను ప్రోత్సహించడం జరుగుతున్నది.

## క్షేత్ర పరిధిలో శిక్షణలు

సంఘాలలో ఎదురౌతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఏ పద్ధతులనైతే రూపొందించుకుంటున్నామో వాటినే స్వకృషి పొదుపు ఉద్యమ పద్ధతులు అంటున్నాము. ఈ పద్ధతులపై అవగాహన పెరిగేందుకు శిక్షణలు ఉపయోగపడతాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని పొదుపు సంఘాల, సమితుల ప్రతినిధులకు సహవికాస శిక్షణలను ఇస్తున్నది. సంఘాల లెక్కల నిర్వహణ, సంఘ ఉపవిధులు, సంఘ లెక్కల ఆడిట్, సంఘ లెక్కల కంప్యూటరీకరణ మొదలగు అంశాలపై స్వకృషి సంఘాల, సమితుల ప్రతినిధులకు సహవికాస శిక్షణలను ఇచ్చింది.


సహకార విద్యా శిక్షణానంతరం తమ అవగాహనను రాతపూర్వకంగా తెలియజేస్తున్న సమితి, సంఘ ప్రతినిధులు



సహకార విద్యా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీ స్వామిరావు గారు



కంప్యూటర్‌లో సంఘ లెక్కల నమోదుపై శిక్షణను పొందుతున్న సంఘాల గణకులు

## ప్రాంతీయ సమావేశాలు

స్వకృషి సహకార ఉద్యమ పరిధిని 6 ప్రాంతాలుగా పరిగణించుకొని ఆ ప్రాంతంలోని మహిళా, పురుషుల పొదుపు సమితుల అధ్యక్షుల, పర్యవేక్షకుల, గణకులతో ప్రాంతీయ సమావేశాలను నిర్వహించుకుంటున్నాము. ఆ ప్రాంతంలోని మహిళా పొదుపు సమితి పరిధిలోని సంఘాలలో స్వకృషి మహిళా పొదుపు ఉద్యమ పద్ధతులు, అలాగే పురుషుల పొదుపు సమితి పరిధిలోని సంఘాలలో స్వకృషి పురుషుల పొదుపు ఉద్యమ పద్ధతులను ఆచరించే వాతావరణాన్ని కల్పించడం, అలాగే ఆ ప్రాంతంలో ఎదురౌతున్న సమస్యలను, సవాళ్ళను దృష్టిలో ఉంచుకొని వాటికి పరిష్కార మార్గాలను నిర్ణయించుకోవాలనేదే ఈ ప్రాంతీయ సమావేశాల ఉద్దేశ్యం.



స్థానిక నాయకులతో ప్రాంతీయ సమావేశంలో పాల్గొన్న శ్రీ రామారెడ్డి గారు, స్వామిరావు గారు

## సహకారులకు పురస్కారాలు

స్వకృషి సహకార ఉద్యమానికి ఉత్తమ సేవలను అందించిన సహకారులకు సహవికాస పురస్కారాలను అందించడం జరుగుతున్నది. మొదటగా ఏ కె విశ్వనాథరెడ్డిగారి పేరున పురస్కారాన్ని సహవికాస అందించినది. తరువాత శశీరాజగోపాలన్‌గారి పేరున పురస్కారాలను సహవికాస అందిస్తున్నది.




స్వకృషి పురుషుల సహకారుల వార్షిక సదస్సులో శశీరాజగోపాలన్ పురస్కారాన్ని అందిస్తున్న శ్రీ రామారెడ్డి గారు

## 2. ధాన్య విత్తన రైతు సంఘాలు

రైతులు నాణ్యమైన విత్తనం దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారు. నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేసి ధాన్య రైతులకు సరఫరా చేసే విధంగా ధాన్య విత్తన రైతు సంఘాలను ఏర్పాటు చేయాలని సహవికాస నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని అమలు చేయడానికి ధాన్య సంఘాల విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ విభాగ ప్రోత్సాహంతో ముక్దుంపురం, గంగిపల్లి, పోరండ్ల, ధర్మరాజుపల్లి గ్రామాలలోని రైతులు ధాన్య విత్తన రైతు సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. సభ్యులకు మేలు రకమైన వరి వంగడాలను అందజేయుట, ధాన్య విత్తన సంసాధన మరియు విపణి సేవలను అందించుట ద్వారా సభ్యుల ఆర్థిక, సామాజిక స్థితిని మెరుగు పరుచుట ఈ సంఘాల ఉద్దేశం.

ఈ సంఘాలు వ్యవసాయ పరిశోధనా క్షేత్రం నుండి బ్రీడర్ విత్తనాన్ని కొనుగోలు చేసి సభ్యులకు ఇచ్చి, వారు పండించిన పంటను ఫౌండేషన్ ముడివిత్తనంగా సేకరిస్తాయి. అట్టి విత్తనాన్ని సంసాధన చేయగా ఫౌండేషన్ విత్తనం వస్తుంది. తిరిగి ఈ విత్తనాన్ని సభ్యులకు ఇచ్చి వారు పండించిన పంటను ట్రుత్‌ఫుల్ ముడి విత్తనంగా సంఘాలు సేకరిస్తాయి. అట్టి విత్తనాన్ని సంసాధన చేయగా ట్రుత్‌ఫుల్ విత్తనం వస్తుంది. ఈ విత్తనాన్ని సంఘాలు 30 కిలోల బస్తాలలో ప్యాకింగ్ చేసి మార్కెట్‌లో విక్రయిస్తాయి.

నాణ్యతా ప్రమాణాలతో విత్తనాన్ని ఉత్పత్తి చేయుటకు అవసరమైన పరికరాలను కొనుగోలు చేసేందుకు, ఉపయోగించేందుకు తగిన ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని సహవికాస అందచేసింది. ఈ సంఘాలకు 2020 సంవత్సరం నుండి సహవికాస సేవలను అందించడం లేదు.

## 3. పాల సంఘాలు

మనదేశంలో వ్యవసాయం అతి ముఖ్యమైనది. అందులో పాడి పరిశ్రమ ఒక భాగం. వ్యవసాయ రాబడి తక్కువగా ఉన్నప్పుడు పాడిపరిశ్రమ గ్రామీణులను ఆదుకుంటుంది. పాడిపరిశ్రమ వల్ల సంవత్సరం పొడవునా స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంది.



డేరి మహాసభలో పాల్గొన్న సహవికాస, స్వకృషి ఉద్యమ ప్రథమ కార్యకర్త శ్రీ రామారెడ్డిగారు



పాలకేంద్రాల నుండి వచ్చిన పాలను సేకరిస్తున్న డేరి సిబ్బంది

1999 సంవత్సరానికి సహవికాస క్షేత్ర పరిధిలోని మహిళా పొదుపు సంఘాలలోని మొట్టమొదటి సభ్యురాలికి సంఘం నుండి రూ 10,000 లు అప్పు తీసుకునే అర్హత వచ్చింది. ఆ సభ్యురాలు సంఘం నుండి అప్పు తీసుకుని తన ఆదాయాన్ని పెంపు చేసే కార్యక్రమాలకు వినియోగించుకునే అవకాశాలు స్థానికంగా లేవు. కనుక గ్రామీణ మహిళలు తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు ఏదో ఒక కార్యక్రమాన్ని మొదలు పెట్టుకోవాలి అనే ఆలోచనలోకి వచ్చారు. వారి ఆలోచనలను సహవికాస దృష్టికి తీసుకు వచ్చారు. దీనికి సహవికాస స్పందించి, గ్రామీణ ప్రాంతంలోని మహిళలకు పాడిపరిశ్రమలో ఉన్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని మహిళా డేరీల ఏర్పాటుకు ములుకనూరు, నర్సంపేట, వర్ధన్నపేట ప్రాంతాలలో సర్వే నిర్వహించింది. దీని ఆధారంగా ములుకనూరు ప్రాంతంలో ప్రయోగాత్మకంగా, మొట్టమొదటి సారిగా మహిళా సహకార డేరీని ఏర్పాటు చేయాలని సహవికాస నిర్ణయించింది.

సహవికాస ఆర్థిక సహాయం ప్రోత్సాహంతో ములుకనూరు ప్రాంతంలోని మహిళలు పాల సంఘాలను, డేరీని 2002లో ఏర్పాటు చేసుకున్నారు. పాల ఉత్పత్తిదారుల నుండి నాణ్యమైన పాలను సేకరించి, సంసాధన చేసి, మార్కెట్ ధరకు వాటిని అమ్మి, సభ్యులు సరఫరా చేసిన పాలకు సరసమైన ధర అందించుట ద్వారా సభ్యుల ఆర్థిక, సామాజిక స్థితిని మెరుగుపరచడం పాల సంఘాల ఉద్దేశం.

ములుకనూరు మహిళా సహకార డేరి నిర్మాణంలో ఉండగానే వర్ధన్నపేట, నర్సంపేట ప్రాంతాలలో మహిళా డేరీల ఏర్పాటుకు సహవికాస చర్యలు ప్రారంభించినది. వర్ధన్నపేట ప్రాంతంలోని ఇల్లంద గ్రామంలో రెండవ మహిళా సహకార డేరి ఏర్పాటైనది. ఆ ప్రాంతంలోని మహిళలు  పాల సంఘాలను, డేరీని 2006లో ఏర్పాటు చేసుకున్నారు.

సహవికాస క్షేత్ర పరిధిలో మూడవ మహిళా డేరి ఏర్పాటు కొరకు 2011లో బల్క్ కూలింగ్ యూనిట్‌ను నర్సంపేట ప్రాంతంలోని లక్నేపల్లి గ్రామంలో ఏర్పాటుచేసుకున్నారు.  వర్ధన్నపేట డేరీ, లక్నేపల్లి బల్క్ కూలింగ్ యూనిట్‌లు మూసివేయబడ్డాయి. ములుకనూరు డేరీకి సహవికాస సేవలను అందించడం లేదు.

## 4. సరళీకృత సహకార చట్టం


ఆంధ్రప్రదేశ్‌లో 4 మే 1995 నాడు "ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘాల బిల్లు"ను శాసనసభ సర్వసమ్మతితో ఆమోదించిన విషయం అందరికి తెలిసినదే. ఇది 1 జూన్ 1995 నుండి చట్ట రూపములో అమలులోకి వచ్చినది. ఈ చట్ట రచనలో సహవికాస నిర్వహించిన పాత్ర అందరికి విదితమే. భారతీయ సహకార ఉద్యమంలో "ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘాల చట్టం 1995" ఒక నూతన అధ్యాయం.

ఆంధ్రప్రదేశ్‌లో 1995లో మ్యాక్స్ చట్టం అమలులోకి రావటం సహకార రంగాన్ని ఒక మేలి మలుపు తిప్పింది. ఈ రాష్ట్రంలో మ్యాక్స్ చట్ట పరిధిలో సంఘాల పనితీరు గమనించిన తరువాత ఇదే విధానాన్ని మిగిలిన రాష్ట్రాలు కూడా అనుసరించాయి. నేటికి 9 రాష్ట్రాలలో సరళీకృత, సమాంతర సహకార చట్టాలు అమలులోకి వచ్చాయి. అవి: జమ్ము & కాశ్మీర్, ఉత్తరాంచల్, బీహార్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక.



మ్యాక్స్ చట్ట ప్రారంభ సభలో శ్రీ ఎల్ సి జైన్ గారు, కీ.శే. శ్రీ ఎన్ టి రామారావు గారు, నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి, డా. కురియన్ గారు, పూర్వ అధ్యక్షులు, జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ

## సరళీకృత చట్టం అమలులోవున్న రాష్ట్రాలు




1. జమ్మూ &కాశ్మీర్ స్వయం పోషక సహకార సంఘాల చట్టం, 1999
2. ఉత్తరాంచల్ స్వయం పోషక సహకార సంఘాల చట్టం, 2003
3. బీహార్ స్వావలంబి సహకార సంఘాల చట్టం, 1996

4. ఝార్ఖండ్ స్వావలంబి సహకార సంఘాల చట్టం, 1996

5. మధ్యప్రదేశ్ స్వాయత్త సహకార సంఘాల చట్టం, 1999

6. ఛత్తీస్‌ఘడ్ స్వాయత్త సహకార సంఘాల చట్టం, 1999

7. ఒరిస్సా స్వయం సహాయక సహకార సంఘాల చట్టం, 2001

8. ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘాల చట్టం, 1995

9. తెలంగాణ పరస్పర సహాయక సహకార సంఘాల చట్టం, 1995

10. కర్ణాటక సౌహార్థ సహకార సంఘాల చట్టం, 1997

దేశవ్యాప్తంగా సరళీకృత సమాంతర సహకార చట్టాలు అమలులో ఉన్న తొమ్మిది రాష్ట్రాలలో ఆయా రాష్ట్ర చట్టాల గురించి ప్రచారం చేయుటకు సరళీకృత చట్ట విభాగాన్ని సహవికాస ఏర్పాటు చేసింది. ఈ విభాగం సరళీకృత సహకార చట్టాలలోని అంశాలను కార్యశాలల ద్వార ఆయా రాష్ట్రాలలో ప్రచారం చేసింది.



**1995 మ్యాక్స్ చట్టం కింద నమోదైన సంఘానికి నమోదు పత్రాన్ని అందిస్తున్న సహకారశాఖ అధికారి**




**బీహార్ రాష్ట్రస్థాయి కార్యశాలలో పాల్గొన్న స్థానిక సహకారులు**




**ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రస్థాయి కార్యశాలలో పాల్గొన్న స్థానిక సహకారులు**




**సరళీకృత సహకార చట్ట కార్యశాలలో ప్రసంగిస్తున్న శ్రీమతి వసుంధర గారు**



సంఘాన్ని సందర్శించిన సందర్శకులు, శ్రీమతి శశీ రాజగోపాలన్ గారు

ఆయా రాష్ట్రాలలో చట్ట వినియోగాన్ని విస్తృతం చేసేందుకు సహవికాస రెండు విధానాలను అనుసరించింది. చట్ట ప్రచారం మరియు చట్ట వ్యాప్తి. చట్ట ప్రచారం, చట్ట వ్యాప్తి ద్వారా పలువురు చట్ట ఉనికిని గ్రహించాలని, సహకారులకు చట్టంలోని అంశాలను, వాటి ప్రభావాన్ని తెలియచేయాలనే ఉద్దేశంతో సహవికాస కార్యశాలలను నిర్వహించింది.

### స్వకృషి నమూన సంఘాల ఏర్పాటు

స్వకృషి నమూన సంఘాల ఏర్పాటు స్వకృషి మహిళా పాదుపు ఉద్యమాన్ని త్వరితగతిన వ్యాప్తి చేయుటకు సరళీకృత చట్టం అమలులో ఉన్న రాష్ట్రాలలో ఆసక్తి కలిగిన స్వచ్ఛంద సంస్థలను గుర్తించి వారితో స్వకృషి నమూనా మహిళా పాదుపు సంఘాల ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. వీరు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందులకు ఆర్థిక సహాయాన్ని, అవసరమైన సాంకేతిక సహాయాన్ని సహవికాస అందించింది.

## 5. 1995 మ్యాక్స్ చట్టం ఎదుర్కొంటున్న సవాళ్లు

మ్యాక్స్ చట్టాన్ని సవరిస్తూ 1 ఫిబ్రవరి 2006నాడు ఒక ఆర్డినెన్స్‌ను (Ordinance) ప్రభుత్వం జారీ చేసినది. మ్యాక్స్ చట్ట సవరణ వల్ల ఈ క్రింది పరిణామాలు ఏర్పడినవి:

- 1 ఫిబ్రవరి 2006నాడు మ్యాక్స్ చట్ట పరిధిలో ఉన్న అన్ని గ్రామ పాల సంఘాలు, పాల సమితులు ఆనాటి నుండి 1964 చట్ట పరిధిలో ఉంటాయి
- 1 ఫిబ్రవరి 2006నాటి నుంచి మ్యాక్స్ చట్టం కింద ఏ పాల సహకార సంఘాన్ని గాని, సమితిని గాని నమోదు (registration) చేయకూడదు
- 1 ఫిబ్రవరి 2006నాటి నుంచి మ్యాక్స్ చట్ట పరిధిలోకి ఏ పాల సంఘాన్ని గాని, సమితిని గాని అనువర్తన (conversion) చేయకూడదు మరియు
- 1 ఫిబ్రవరి 2006 నుంచి అన్ని పాల సంఘాలు, సమితులు 1964 చట్ట పరిధిలో మాత్రమే ఉంటాయి.

ఈ ఆర్డినెన్స్‌ను ఆధారం చేసుకొని, 1 ఫిబ్రవరి 2006 నుండి పాల సంఘాల, సమితుల ఎన్నుకోబడిన పాలకవర్గాల స్థానంలో ప్రభుత్వాధికారులను నియమిస్తూ ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. ఆర్డినెన్సును సవాలు చేస్తూ పాలసమితులు,

పాల సంఘాలు ఉన్నత న్యాయస్థానం (High Court)లో దాఖలు చేసిన దరఖాస్తుల (writ petition) పై తీర్పు వెలువడేంత వరకు ప్రభుత్వ ఉత్తర్వును తాత్కాలికంగా ఉన్నత న్యాయస్థానం నిలిపివేసినది.

ఆర్డినెన్స్‌ను సవాలు చేస్తూ ప్రజాహితార్థ దరఖాస్తు (public interest petition)ను ఉన్నత న్యాయస్థానంలో సహవికాస దాఖలు చేసింది. సహవికాస వాదన కింది విధంగా ఉన్నది.

- భారత రాజ్యాంగంలోని నిబంధన 19(1) (సి) ప్రకారం సంస్థలు (associations) ఏర్పాటు చేసుకొని, వాటిని నడిపించుకొనే ప్రాథమిక హక్కు భారత పౌరులకు ఉంది.
- భారత రాజ్యంగంలోని నిబంధన 19(1) (జి) ప్రకారం, చట్ట పరమైన ఏ వ్యాపారాన్ని అయినా వ్యక్తిగతంగా గాని, తమ సంస్థల ద్వారా గాని చేసుకొనుటకు భారత పౌరులకు ప్రాథమిక హక్కు ఉంది.
- భారత రాజ్యాంగంలోని నిబంధన 14 ప్రకారం, పౌరులందరు చట్టం ముందు సమానులు. పరస్పర సహాయక సహకార సంఘాలలో కేవలం పాల వ్యాపారం చేస్తున్న వాటిని మాత్రమే మ్యాక్స్ చట్ట పరిధి నుండి తప్పించడం రాజ్యాంగ విరుద్ధం.
- ఏదేని చట్ట పరిధిలో నమోదు చేసుకున్న సంస్థలను ఆ చట్ట పరిధి నుండి మరొక చట్ట పరిధిలోకి బలవంతంగా మార్పు చేయుట రాజ్యాంగ విరుద్ధం.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరళీకృత ఆర్థిక విధానాన్ని పాటిస్తామని ప్రకటించాయి. కానీ, రాష్ట్ర ప్రభుత్వం పాల సంఘాలపై నియంత్రణ సాధించాలనే ప్రస్తుత ప్రయత్నం అట్టి విధానానికే వ్యతిరేకంగా ఉంది.
- ఆంధ్రప్రదేశ్‌లోని పాల సంఘాల ప్రగతిని క్షుణ్ణంగా పరిశీలిస్తే, 1964 చట్టం పరిధిలో పనిచేస్తున్న పాల సంఘాల ప్రగతి కంటే 1995 చట్టం పరిధిలో పనిచేస్తున్న పాల సంఘాల ప్రగతి చాలా మెరుగ్గా ఉంది.

సహకార సంఘాలు అభివృద్ధి చెందేవిధంగా సహకరించే సహకార చట్టాలు అమలులోకి వచ్చేందుకు సహవికాస తనకు చేతనైనంత కృషి చేస్తూనే ఉంటుంది. సహవికాస నియమించుకున్న సీనియర్ న్యాయవాది వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం రాజ్యాంగా విరుద్ధంగా ఉన్న ప్రభుత్వ ఆర్డినెన్స్‌ను కొట్టివేస్తూ తీర్పును ఇచ్చింది.

1995లో తీసుకువచ్చిన చట్టానికి తేది 19-04-2016న తెలంగాణ ప్రభుత్వం జీ ఓ 28 ద్వారా కొన్ని అంశాలను తీసుకొని వచ్చింది. ఈ అంశాలు సహకార స్ఫూర్తికి విరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా సహకార సంఘాలను కుంటుపరిచేలా ఉన్నాయి.



**జీఓ 28 రద్దు కొరకు నిర్వహించిన ప్రాంతీయ సభలో పాల్గొన్న సమితుల, సంఘాల సభ్యులు**

GO 28 అమలును సవాలు చేస్తూ సహకార వికాస సంస్థ, మరికొన్ని ఇతర సంస్థలు హైకోర్టులో రిట్‌పిటీషన్‌ను దాఖలు చేసాయి. దీనిపై హైకోర్టు ఈ GO అమలును నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులను (Stay Order) జారీ చేసింది. దీనిపై ప్రభుత్వం ఎలాంటి కౌంటర్ దాఖలు చేయలేదు.

### సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం 2001

సొసైటీస్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియలో మార్పుల కొరకు సహవికాస వరుసగా ఎన్నో కార్యశాలలను దేశవ్యాప్తంగా నిర్వహించింది. దీనితోపాటు సొసైటీస్ రిజిస్ట్రేషన్ ఆక్ట్ డ్రాఫ్ట్‌ను సహవికాస రూపొందించి మోడల్ బిల్‌ను ముద్రించింది. ఈ మోడల్ బిల్‌ను ఆధారం చేసుకొని సొసైటీస్ రిజిస్ట్రేషన్ ఆక్ట్ 2001గా రూపొందింది.

## 6. శిక్షణా కేంద్రం

సహవికాస క్షేత్రపరిధిలోని సహకార సంఘాల ప్రతినిధులకు, దేశంలోని ఇతర ప్రాంతాల (సహవికాస క్షేత్రపరిధి కాని) నుండి స్వకృషి సహకార సంఘాలను సందర్శించుటకు, అధ్యయనం చేయుటకు వచ్చిన వారికి సహవికాస శిక్షణా కేంద్రంలో శిక్షణలను నిర్వహించడం జరుగుతున్నది.

సహవికాస ఈ శిక్షణా కేంద్రాన్ని 2000 సంవత్సరంలో స్వకృషి సహకార ఉద్యమానికి, ఉద్యమాన్ని స్ఫూర్తిగా చేసుకున్న సహకారులకు సేవలను అందించుటకు అంకితమిచ్చింది.



సహవికాసలో సంఘ లెక్కల నిర్వహణపై శిక్షణను పొందుతున్న సమితి, సంఘ ప్రతినిధులు




సహవికాస నిర్వహించే కార్యశాలకు హాజరైన సమితి ప్రతినిధులు (నాడు)

### పొదుపు సహకార సదస్సులు

స్వకృషి పొదుపు సంఘాల ప్రగతిని సమీక్షించుటకు మహిళా, పురుషుల పొదుపు సంఘాల, సమితుల సహకారుల సదస్సులను సహవికాస ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్నది.




స్వకృషి సహకారుల వార్షిక సదస్సులో ప్రసంగిస్తున్న సహవికాస మాజీ అధ్యక్షులు శ్రీ రామారెడ్డి గారు




స్వకృషి మహిళా సహకారుల వార్షిక సదస్సులో ప్రసంగిస్తున్న సహవికాస అధ్యక్షులు శ్రీమతి జయప్రద గారు



స్వకృషి మహిళా సహకారుల వార్షిక సదస్సులో పాల్గొన్న మహిళా పొదుపు సంఘాల ప్రతినిధులు



స్వకృషి పురుషుల సహకారుల వార్షిక సదస్సులో ప్రసంగిస్తున్న సహవికాస కోశాధికారి శ్రీమతి రేవతి గారు



స్వకృషి పురుషుల సహకారుల వార్షిక సదస్సులో పాల్గొన్న పురుషుల పొదుపు సంఘాల ప్రతినిధులు

## సంఘ, సమితి కార్యాలయాలు

ఉద్యమ ప్రారంభంలో పొదుపు సంఘాలు అనువైన ప్రదేశాలలో, చెట్లకింద, కొన్ని చోట్ల అద్దె కార్యాలయాలలో సభ్యులతో



సంఘ కార్యాలయ ప్రారంభోత్సవంలో మరియు మహాసభలో పాల్గొన్న సహవికాస, స్వకృషి ఉద్యమ ప్రథమ కార్యకర్త శ్రీ రామారెడ్డిగారు

సమితులు లావాదేవీలు నిర్వహించేవి. కాలక్రమేణ స్థోమత కల్గిన 426 సంఘాలు, 44 సమితులు సొంత కార్యాలయ భవనాలను నిర్మించుకొని సభ్యులతో, సంఘాలతో లావాదేవీలు జరుపుకుంటున్నాయి.



సంఘ అద్దె కార్యాలయం (నాడు)



సంఘ సొంత కార్యాలయం (నేడు)

## 7. పరిపాలనా వ్యవహారాలు

సహవికాస కార్యవర్గం సంవత్సరంలో కనీసం 4 సార్లు సమావేశమై సహవికాస కార్యక్రమాలలో, విధాన నిర్ణయాలలో తన సలహాలు, సూచనలు చేస్తూ, తగు నిర్ణయాలు తీసుకున్నది. ప్రతీనెల వికాసాధికారులు, వికాస సహాయకులతో సమావేశమై వివిధ విభాగాలలో జరుగుతున్న కార్యక్రమాలు, ఎదుర్కొంటున్న సవాళ్ళను సమీక్షించి వాటి పరిష్కారానికి తీసుకుంటున్న తీసుకోవాల్సిన చర్యలను చర్చించి అధ్యక్షులు, కోశాధికారి, నిర్వాహకులు తగిన సలహాలు, సూచనలను ఇచ్చి సహవికాస కార్యక్రమాలు సక్రమంగా, త్వరితంగా జరుగుటకు సహకరిస్తున్నారు.

# 8. ఆర్థిక వివరాలు

1975నుండి 2007 వరకు సవికాసకు విరాళాలు అందించిన సంస్థల వివరాలు కింది విధంగా ఉన్నాయి:

| క్ర. సం | | పేరు |
|---|---|---|
| 1 | FF | ఫోర్డ్ ఫౌండేషన్, యు.యస్.ఎ. (Ford Foundation, USA) |
| 2 | FNF | ఫ్రెడ్రిక్ నామన్ ఫౌండేషన్, జర్మనీ (Friedrich Naumann Foundation, Germany) |
| 3 | Hiovs | హ్యూమనిస్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేషన్ విత్ డెవలపింగ్ కంట్రీస్, నెదర్లాండ్స్ (Humonist Institute of Cooperation with Developing Countries, Netherlands) |
| 4 | SRTT | సర్ రతన్ టాటా ట్రస్ట్, ముంబాయి (Sir Ratan Tata Trust, Mumbai) |
| 5 | CCA | కెనడియన్ కోఆపరేటివ్ అలయన్స్, కెనడా (Canadian Cooperative Alliance, Canada) |

సంఘాలు ఇంతగా అభివృద్ధి చెందటానికి సభ్యులు తమ గ్రామంలో ఉన్న సంఘాన్ని తమదిగా భావించినారు. సభ్యులు సంఘాల నుండి అప్పులు పొందుతూ, వారు ఆర్థికంగా ఎదగటానికి సంఘాలు సహాయపడుతున్నాయి. తమ సమితుల నుండి అన్ని రకాల సేవలను పొందుతూ సంఘాలు కూడా ఆర్థికంగా బలపడుతున్నాయి.

సహవికాస నిర్వహించే కార్యశాలలలో సమితుల ప్రతినిధులు తీసుకునే నిర్ణయాలు మరియు పద్ధతులు సంఘాల పాలకవర్గ స్థాయి వరకు వెళ్లి పద్ధతులను సక్రమంగా అమలు చేస్తే ఈ సంఘాలు తరతరాలకు సేవలను అందించగలుగుతాయి.

ఒకే సిద్ధాంతాన్ని అనగా సహకార సిద్ధాంతాన్ని నమ్మి ఆ సిద్ధాంతాన్ని 50 సంవత్సరాల దీర్ఘకాలం నుండి అమలు పరుస్తూ పని చేస్తున్న సంస్థ సహవికాస.

# మహిళా, పురుషుల పొదుపు సంఘాల ప్రగతి : 1990 & 2025

| క్రమ సంఖ్య | వివరాలు | ప్రమాణం | మహిళా పొదుపు సంఘాలు | | పురుషుల పొదుపు సంఘాలు | | క్రమ సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|
| | | | 31-12-1990 నాటికి | 2024-25 నాటికి | 31-12-1992 నాటికి | 2024-25 నాటికి | |
| *1* | *2* | *3* | *4* | *5* | *6* | *7* | *1* |
| 1 | సభ్యత్వం | సంఖ్య | 1,422 | 1,56,289 | 213 | 1,13,450 | 1 |
| 2 | పొదుపు సంఘాలు | సంఖ్య | 8 | 344 | 2 | 241 | 2 |
| 3 | పొదుపు సమితులు | సంఖ్య | 1 | 31 | 1 | 23 | 3 |
| 4 | నియమిత పొదుపులు | రూపాయలలో | 90,019 | 111,69,17,210 | 15,900 | 111,01,52,150 | 4 |
| 5 | నియమిత పొదుపు బకాయిదారులు | సంఖ్య | - | 395 | 3 | 1,204 | 5 |
| 6 | నియమిత పొదుపు బకాయి మొత్తం | రూపాయలలో | - | 62,200 | 75 | 1,73,000 | 6 |
| 7 | బోనస్ | రూపాయలలో | - | 85,79,82,232 | - | 101,84,04,648 | 7 |
| 8 | అవిరత పొదుపు సభ్యత్వం | సంఖ్య | - | 10,684 | - | 1,466 | 8 |
| 9 | అవిరత పొదుపులు | రూపాయలలో | - | 15,28,11,467 | - | 1,76,07,603 | 9 |
| 10 | నిర్ణీత పొదుపు సభ్యత్వం | సంఖ్య | - | 2,494 | - | 319 | 10 |
| 11 | నిర్ణీత నిక్షేపాలు | రూపాయలలో | - | 12,39,31,967 | - | 2,60,17,883 | 11 |
| 12 | సాధారణ పొదుపు సభ్యత్వం | సంఖ్య | - | 3,652 | - | 2,103 | 12 |
| 13 | సాధారణ పొదుపులు | రూపాయలలో | - | 73,46,016 | - | 90,49,141 | 13 |
| 14 | మార్గదర్శకుల సంఖ్య | సంఖ్య | - | 6,028 | - | 1,643 | 14 |
| 15 | మార్గదర్శకుల నిక్షేపాలు | రూపాయలలో | - | 10,27,46,891 | - | 5,02,78,543 | 15 |
| 16 | అభయనిధి సభ్యత్వం | సంఖ్య | - | 1,44,046 | | 1,06,903 | 16 |
| 17 | అభయనిధి నిక్షేపాలు | రూపాయలలో | - | 8,27,92,721 | | 5,99,66,050 | 17 |
| 18 | సామూహిక నిధి పథక సభ్యత్వం - 1 | సంఖ్య | - | 1,51,707 | - | 1,09,818 | 18 |
| | సామూహిక నిధి పథక సభ్యత్వం - 2 | సంఖ్య | - | - | - | 94,618 | |
| 19 | నిధులు, మిగులు | రూపాయలలో | 9,324 | 24,74,31,609 | 201 | 26,03,15,252 | 19 |
| 20 | మొత్తం సొంత నిధులు (4+7+9+11+13+15+17+19) | రూపాయలలో | 99,343 | 269,19,60,113 | 16,101 | 255,17,91,270 | 20 |
| 21 | సమితి అప్పు | రూపాయలలో | - | 31,26,26,300 | - | 15,14,03,448 | 21 |
| 22 | మొత్తం నిధులు (20+21) | రూపాయలలో | 99,343 | 300,98,55,295 | 16,101 | 270,79,91,111 | 22 |
| 23 | అప్పు ఉన్న సభ్యుల సంఖ్య | సంఖ్య | 980 | 74,695 | 17 | 52,869 | 23 |
| 24 | మొత్తం అప్పుల సంఖ్య (26+28+30+32+34+36+38+40) | సంఖ్య | 980 | 1,74,788 | 17 | 1,10,097 | 24 |
| 25 | మొత్తం అప్పు నిల్వ (27+29+31+33+35+37+39+41) | రూపాయలలో | 91,904 | 244,70,35,682 | 7,650 | 21,28,72,9770 | 25 |
| 26 | నియమిత అప్పుల సంఖ్య | సంఖ్య | - | 71,588 | - | 50,170 | 26 |
| 27 | నియమిత అప్పులు | రూపాయలలో | - | 98,67,21,809 | - | 95,64,84,499 | 27 |
| 28 | బోనస్ అప్పుల సంఖ్య | సంఖ్య | - | 49,661 | - | 34,125 | 28 |
| 29 | బోనస్ అప్పులు | రూపాయలలో | - | 67,10,66,673 | - | 70,27,91,492 | 29 |
| 30 | అభయనిధి అప్పుల సంఖ్య | సంఖ్య | - | 11,306 | - | 4,018 | 30 |
| 31 | అభయనిధి అప్పులు | రూపాయలలో | - | 1,02,88,364 | - | 35,76,748 | 31 |
| 32 | ని.పొ.బోనస్.అ.నిధి అప్పులసంఖ్య | సంఖ్య | 980 | - | 17 | - | 32 |
| 33 | ని.పొ.బోనస్. అ.నిధి అప్పులు | రూపాయలలో | 91,904 | - | 7,650 | - | 33 |
| 34 | అవిరత అప్పుల సంఖ్య | సంఖ్య | - | 1,291 | - | 49 | 34 |
| 35 | అవిరత అప్పులు | రూపాయలలో | - | 94,53,100 | - | 3,98,748 | 35 |
| 36 | నిర్ణీత అప్పుల సంఖ్య | సంఖ్య | - | 687 | - | 45 | 36 |

| క్రమ సంఖ్య | వివరాలు | ప్రమాణం | మహిళా పొదుపు సంఘాలు | | పురుషుల పొదుపు సంఘాలు | | క్రమ సంఖ్య |
|---|---|---|---|---|---|---|---|
| | | | 31-12-1990 నాటికి | 2024-25 నాటికి | 31-12-1992 నాటికి | 2024-25 నాటికి | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 1 |
| 37 | నిర్ణీత అప్పులు | రూపాయలలో | - | 2,37,12,720 | - | 19,93,500 | 37 |
| 38 | ప్రత్యేక అప్పుల సంఖ్య | సంఖ్య | - | 38,298 | - | 21,763 | 38 |
| 39 | ప్రత్యేక అప్పులు | రూపాయలలో | - | 72,62,78,115 | - | 46,60,97,466 | 39 |
| 40 | మార్గదర్శకుల అప్పుల సంఖ్య | సంఖ్య | - | 1,957 | - | 626 | 40 |
| 41 | మార్గదర్శకుల అప్పులు | రూపాయలలో | - | 1,95,14,908 | - | 1,14,43,517 | 41 |
| 42 | అప్పు బకాయిదారులు | సంఖ్య | - | 278 | - | 693 | 42 |
| 43 | మొత్తం అప్పుబకాయి (43+45+47+49) | రూపాయలలో | - | 2,23,350 | - | 7,68,550 | 43 |
| 44 | నియమిత అప్పు బకాయిల సంఖ్య | సంఖ్య | - | 264 | - | 678 | 44 |
| 45 | నియమిత అప్పు బకాయిల మొత్తం | రూపాయలలో | - | 9,77,350 | - | 4,38,000 | 45 |
| 46 | బోనస్ అప్పు బకాయిల సంఖ్య | సంఖ్య | - | 123 | - | 517 | 46 |
| 47 | బోనస్ అప్పు బకాయి మొత్తం | రూపాయలలో | - | 5,93,700 | - | 2,88,300 | 47 |
| 48 | అభయనిధి అప్పు బకాయిల సంఖ్య | సంఖ్య | - | 60 | - | 82 | 48 |
| 49 | అభయనిధి అప్పు బకాయి మొత్తం | రూపాయలలో | - | 35,950 | - | 42,250 | 49 |
| 50 | ని.పా,బోనస్,అ.నిధి అప్పు బకాయి సంఖ్య | సంఖ్య | - | - | - | - | 50 |
| 51 | ని.పా,బోనస్,అ.నిధి అప్పు బకాయి మొత్తం | రూపాయలలో | - | - | - | - | 51 |
| 52 | సంఘాలలో సగటు సభ్యత్వం (1/2) | సంఖ్య | 177 | 454 | 106 | 471 | 52 |
| 53 | సంఘాలలో సగటు నియమిత పొదుపులు(4/1) | రూపాయలలో | 68 | 7,146 | 975 | 9,785 | 53 |
| 54 | సంఘాలలో సగటు బోనస్ (7/1) | రూపాయలలో | - | 5,490 | - | 8,976 | 54 |
| 55 | అప్పు ఉన్న సభ్యుల సగటు అప్పు(25/23) | రూపాయలలో | 93 | 32,760 | 450 | 40,264 | 55 |
| | | | **1990** | **2024** | **1992** | **2024** | |
| 56 | నియమిత అప్పుల పంపిణీ | రూపాయలలో | - | 62,94,52,203 | - | 52,05,99,750 | 56 |
| 57 | ఇచ్చిన నియమిత అప్పుల సంఖ్య | సంఖ్య | - | 30,648 | - | 19,191 | 57 |
| 58 | బోనస్ అప్పుల పంపిణీ | రూపాయలలో | - | 41,58,18,969 | - | 38,79,10,550 | 58 |
| 59 | ఇచ్చిన బోనస్ అప్పుల సంఖ్య | సంఖ్య | - | 26,317 | - | 15,717 | 59 |
| 60 | అభయనిధి అప్పుల పంపిణీ | రూపాయలలో | - | 3,20,22,666 | - | 1,03,73,900 | 60 |
| 61 | ఇచ్చిన అభయనిధి అప్పుల సంఖ్య | సంఖ్య | - | 19,439 | - | 6,433 | 61 |
| 62 | ని.పా,బోనస్,అభయనిధి అప్పుల పంపిణీ | రూపాయలలో | 2,00,995 | - | 10,050 | - | 62 |
| 63 | ని.పా,బోనస్,అభయనిధి అప్పుల సంఖ్య | సంఖ్య | 1,045 | - | 18 | - | 63 |
| 64 | ఇచ్చిన అవిరత అప్పుల పంపిణీ | రూపాయలలో | - | 1,75,42,409 | - | 7,92,425 | 64 |
| 65 | ఇచ్చిన అవిరత అప్పుల సంఖ్య | సంఖ్య | - | 1,378 | - | 54 | 65 |
| 66 | ఇచ్చిన నిర్ణీత అప్పుల పంపిణీ | రూపాయలలో | - | 1,66,13,650 | - | 10,84,500 | 66 |
| 67 | ఇచ్చిన నిర్ణీత అప్పుల సంఖ్య | సంఖ్య | - | 318 | - | 24 | 67 |
| 68 | ఇచ్చిన ప్రత్యేక అప్పుల పంపిణీ | రూపాయలలో | - | 69,86,26,596 | - | 34,29,33,750 | 68 |
| 69 | ఇచ్చిన ప్రత్యేక అప్పుల సంఖ్య | సంఖ్య | - | 21,841 | - | 10,283 | 69 |
| 70 | ఇచ్చిన ముగింపు పొదుపు అప్పులు | రూపాయలలో | - | 1,49,60,994 | - | 83,81,300 | 70 |
| 71 | ఇచ్చిన ముగింపు పొదుపు అప్పుల సంఖ్య | సంఖ్య | - | 1,113 | - | 338 | 71 |
| 72 | మొత్తం అప్పుల పంపిణీ (57+59+61+63+65+67+69+71) | రూపాయలలో | 2,00,995 | 182,50,37,487 | 10,050 | 127,47,83,350 | 72 |
| 73 | పంపిణీ చేసిన అప్పుల సంఖ్య (57+59+61+63+65+67+69+71) | సంఖ్య | 1,045 | 1,01,054 | 18 | 52,040 | 73 |
| 74 | సగటు అప్పు (72/73) | రూపాయలలో | 192 | 18,060 | 558 | 24,496 | 74 |

# సహవికాస ప్రస్తుత సిబ్బంది

## పొదుపు సంఘాల విభాగం

1. **కె లక్ష్మణ్,** మేనేజర్
2. **జి రాజశ్రీ,** వికాస అధికారి
3. **సిహెచ్ సుమలత,** వికాస అధికారి
4. **సిహెచ్ రవీందర్,** వికాస అధికారి
5. **పి నవీన్,** వికాస అధికారి
6. **పి కవిత,** వికాస అధికారి
7. **యస్ విజయ్‌కుమార్,** కంప్యూటర్ అధికారి
8. **జి స్వప్న,** డెస్క్ అధికారి
9. **డి ఈశ్వర్,** వికాస సహాయకులు
10. **యం మంజుల,** వికాస సహాయకులు
11. **యు భాస్కర్,** వికాస సహాయకులు
12. **ఎ జ్యోతి,** వికాస సహాయకులు
13. **యల్ స్రవంతి,** వికాస సహాయకులు
14. **కె రాజశ్రీ,** వికాస సహాయకులు
15. **బి సాయికృష్ణ,** వికాస సహాయకులు
16. **జి రేణుక,** వికాస సహాయకులు
17. **సిహెచ్ శ్రీనివాస్,** కంప్యూటర్ సహాయకులు
18. **డి తిరుపతి,** కంప్యూటర్ సహాయకులు
19. **కె శ్రీధర్,** కంప్యూటర్ సహాయకులు

## పరిపాలన మరియు విత్తపాలన విభాగం

20. **బి సుమలత,** లెక్కల అధికారి
21. **పి శోభారాణి,** కార్యాలయ సహాయకులు
22. **ఐ మురళి,** కార్యాలయ డ్రైవర్
23. **టి స్వరూప,** కార్యాలయ సహాయకులు
24. **యం లలిత,** కార్యాలయ సహాయకులు



సహవికాస అధ్యక్షులు, కోశాధికారి, మేనేజర్లతో ప్రస్తుత సిబ్బంది

## ప్రస్తుత ధర్మకర్తలు



శ్రీమతి కె జయప్రద
అధ్యక్షులు



శ్రీమతి ఎ రేవతి
కోశాధికారి



శ్రీమతి కె ధర్మావతి
ధర్మకర్త



శ్రీమతి వి భాగ్యమ్మ
ధర్మకర్త



శ్రీమతి జె దేవిక
ధర్మకర్త



శ్రీమతి జి అరుణ
ధర్మకర్త



శ్రీమతి ఎ రమాదేవి
ధర్మకర్త



శ్రీమతి పి అరుణ
ధర్మకర్త



శ్రీమతి యం ఉమ
ధర్మకర్త



శ్రీమతి జి విమల
ధర్మకర్త




శ్రీమతి ఆర్ రాణి
ధర్మకర్త



శ్రీమతి ఇ విజయలక్ష్మి
ధర్మకర్త

# స్వకృషి సహకార ఉద్యమ పరిధి




■ మహిళా పొదుపు సమితులు – 31

▲ పురుషుల పొదుపు సమితులు – 23